850) భైరవి

ప॥ ఇట్టి సంసారికేదియు లేదాయ। తట్టువడుటే కాని దరిచేరలేదు॥

చ॥ మూలిగి భారపు మోపు మోచేటివాడు। అలసి దించుకొను నాడాడను।
అలరు సంసారికి నదియు లేదాయ। తొలగని భారమెందును దించలేదు॥

చ॥ తడవి వేపచేదు త్రావెడివాడు। ఎడయెడ దిను తీపేమైనను।
అడరు సంసారికి నదియు లేదాయ। కడుజేదెకాని యెక్కడ తీపులేదు॥

చ॥ దొరకని హేయమే తోడేటివాడు। పరిఢవించును మేన బరిమళము।
అరిది సంసారికి నదియు లేదాయ। ఇరవు శ్రీవేంకటపతి నెఱుగలేడు॥